Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 10] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.

# ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. Bill No. 10 of 2021

### A BILL TO AMEND THE ANDHRA PRADESH SELF HELP GROUPS (SHG) WOMEN COCONTRIBUTORY PENSION ACT, 2009

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India, as follows:-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Act, 2021.

(2) It shall be deemed to have come into force with effect on and from the 20th October, 2021.

Amendment of section 2. Act No. 2 of 2009.

2. In the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co- contributory Pension Act, 2009 (hereinafter referred to as the Principal Act), in section 2, clauses (a) and (k) shall be omitted.

Amendment of section 4.

3. In the Principal Act, in section 4, for sub-section (4) the following shall be substituted, namely,-

"(4) The Government, through its Nodal Implementation Agency, shall ensure that the subscriber is paid pension on retirement.".

Amendment of section 7.

4. In the Principal Act, in section 7, in sub-section (2),-

(i) for clause (b), the following shall be substituted, namely,-

"(b) laying down norms for collection and accounting of contributions;".

(ii) for clause (c), the following shall be substituted, namely,-

"(c) standardizing dissemination of information about the scheme;".

(iii) clauses (d) and (e) shall be omitted;

(iv) in clause (f), after the words "information from subscribers," the following words shall be omitted, namely,-

"transmitting information and fund to pension fund manager".

Amendment of section 10.

5. In section 10 of the Principal Act, after the words and expression "nodal implementing agency,", the words and expression "pension fund managers," shall be omitted.

Repeal and Savings.

Ordinance No. 18 of 2021.

6. (1) the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Ordinance, 2021 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Self Help Group (SHG) Women Co- Contributory Pension Act, 2009 (Act No.2 of 2009) was passed to provide framework for the Co-Contributory Pension Scheme to promote old age income security among women members of Self Help Groups in urban and rural areas. The scheme is called as Dr. YSR Abhaya Hastham Scheme and is applicable to SHG women in the age group between 18-59 years. LIC is the fund manager for the scheme with the responsibility of collecting member contribution and annuity payment on monthly basis. The annuity contribution from the returns is around 20-30 Rupees per month only and Government is matching the balance amount to pay the Rs. 500 per month as pension. In addition there are issues arising on account of settling the amount due to more than 6 lakh members who have withdrawn from the scheme due to lack of a robust MIS.

The Society for Elimination of Rural Poverty (SERP) is the nodal implementation agency for distribution of social security pensions and in the month of August 2021, number of pensioners stood at nearly 60.50 Lakhs approximately which includes 1.18 Lakhs members approximately who were under Dr YSR Abhaya Hastham Scheme. As SERP is able to handle such a large number of pensioners every month, there is no requirement of support from the present pension fund manager, with reference to implementation of Dr YSR Abhaya Hastham Scheme.

After careful consideration of the matter, it is felt that the pension management under YSR Abhaya Hastam can be done entirely by SERP under the guidelines issued by the Government from time to time and address the issues of members in a way with the objective of pension management by Nodal Implementation Agency (SERP) without the requirement of pension fund manager. The LIC of India, who were appointed earlier as pension fund manager, was addressed by SERP for a mutually agreed upon closure of MOU between LIC of India and SERP. The LIC of India has agreed to the proposal in principle as suggested and sought a notification of the amendments to take forward the process of closure of the MOU between SERP and LIC. The funds with pension fund manager would be transferred to government on closure of MOU between SERP and LIC. A formal agreement of discontinuance of the pension fund manager for the future would be entered into between SERP and LIC of India after the amendments to Act No. 2 of 2009 and notification of the amendments.

The Government have decided to amend the Andhra Pradesh Self Help Group (SHG) Women Co-contributory Pension Act, 2009 for continuance of Abhaya Hastam Scheme by the Government through Nodal Implementation Agency SERP under the guidelines issued by Government from time to time.

As the legislature of the State has not then in session having been prorogued and, it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributory Pension (Amendment) Ordinance, 2021 (Andhra Pradesh Ordinance No. 18 of 2021) was promulgated by His Excellency the Governor on the 19th October, 2021 which has been published in the Andhra Pradesh Gazette on 20th October, 2021.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**Dr. PEDDIREDDI RAMACHANDRA REDDY,**
Minister (PR&RD, Mines and Geology).

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

0000

The Andhra Pradesh Self Help Groups (SHG) Women Co-contributoiy Pension (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**Dr. PEDDIREDDI RAMACHANDRA REDDY,**
Minister (PR&RD, Mines and Geology).

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 10వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను చట్టము, 2009ని సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 20 అక్టోబరు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను చట్టము, 2009 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో గల ఖండములు (ఎ) మరియు (కె)లను వదలివేయవలెను. 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2009లోని 2వ చట్టము.

3. ప్రధాన చట్టపు, 4వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 4వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(4) విరమణ అనంతరము, ప్రభుత్వము, తన నోడల్ అమలు ఏజెన్సీ ద్వారా చందాదారుకు పింఛను చెల్లింపును ఖాయపరచును.".

4. ప్రధాన చట్టపు, 7వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (2)లో,- 7వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (బి)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(బి) వాటా చెల్లింపుల వసూలు మరియు లెక్కల కొరకు ప్రమాణాలను రూపొందించుట;".

(ii) ఖండము (సి)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(సి) పథకమును గురించిన సమాచార వ్యాప్తిని ప్రమాణీకరించుట;".

(iii) ఖండములు (డి) మరియు (ఇ)లను వదలివేయవలెను.

(iv) ఖండము (ఎఫ్)లో "చందాదారుల నుండి సమాచారము" అను పదముల తరువాత, ఈ క్రింది పదములను వదలివేయవలెను, అవేవనగా,-

"పింఛను నిధి మేనేజరుకు సమాచారము మరియు నిధిని అందజేయుట".

5. ప్రధాన చట్టపు 10వ పరిచ్ఛేదములో "నోడల్ అమలు ఏజెన్సీ" అను పదములు మరియు పదబంధము తరువాత "పింఛను నిధి మేనేజర్లు" అను పదములు మరియు పదబంధమును వదలివేయవలెను. 10వ పరిచ్ఛేదమునకు సవరణ.

రద్దు మరియు వ్యావృత్తులు. 2021లోని 18వ అధ్యాదేశము.

6. (1) ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధము లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేదా ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా సభ్యులలో వృద్ధాప్యములో ఆదాయ భద్రతను ప్రోత్సహించుటకుగాను సహ-వాటా చెల్లింపు పింఛను పథకం కొరకు ఒక ప్రక్రియను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను చట్టము, 2009 (2009లోని 2వ చట్టము)ను జారీచేయడం జరిగింది. ఈ పథకమును డా.వైఎస్ఆర్ అభయహస్తం అని పేర్కొనడమయినది మరియు ఇది 18-59 సంవత్సరముల మధ్యగల వయస్సు గ్రూపులోని ఎస్‌హెచ్‌జి మహిళలకు వర్తించును. నెలవారీ ప్రాతిపదికపై సభ్యుల నుండి వాటాను వసూలు చేయుట మరియు వార్షిక చందా చెల్లింపునకు బాధ్యత వహిస్తున్న ఎల్ఐసి ఈ పథకానికి నిధి మేనేజర్‌గా వ్యవహరిస్తున్నది. రాబడుల నుండి వార్షిక చందావాటా నెలకు కేవలం రూ.20-30లుగా ఉన్నది. నెలకు రూ.500/-లు పింఛనుగా చెల్లించుటకు సరిపడు మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తున్నది. దీనికి అదనంగా ధృడమైన ఎంఐఎస్‌ల కొరత కారణంగా 6 లక్షల మందికిపైగా సభ్యులు పథకం నుండి వైదొలిగిన కారణంగా నగదును సర్దుబాటు చేయడంలో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్), సాంఘిక భద్రత పింఛనుల పంపిణీ కొరకు నోడల్ అమలు ఏజెన్సీగా ఉన్నందున మరియు 2021, ఆగష్టు మాసములో పింఛనుదారుల సంఖ్య దాదాపుగా 60.50 లక్షలుగా ఉన్నందున, ఇందులో డా.వైఎస్ఆర్ అభయ హస్తం పథకం క్రింద దాదాపుగా 1.18 లక్షల మంది సభ్యులు చేరి ఉన్నందున, ప్రతి నెలా అట్టి భారీ సంఖ్యలో పింఛనుదారులను సంబాళించుటకు సెర్ప్ సమర్థత కలిగి ఉన్నందున, డా.వైఎస్ఆర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయుటకు నిర్దేశించి ప్రస్తుత పింఛను నిధి మేనేజరు నుండి సహాయం పొందవలసిన అవసరం లేదు.

ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట, వైఎస్ఆర్ అభయ హస్తం క్రింద పింఛను నిర్వహణను ఆయా సమయములలో ప్రభుత్వముచే జారీచేయబడిన మార్గదర్శకముల క్రింద సెర్ప్ పూర్తిగా చేపట్టగలదని మరియు పింఛను నిధి మేనేజరు అవసరము లేకుండా నోడల్ అమలు ఏజెన్సీ (సెర్ప్) ద్వారా పింఛనును నిర్వహించు ఉద్దేశ్యముతో ఆ విధముగా సభ్యుల సమస్యలను పరిష్కరించగలదని భావించినందున, భారత ఎల్ఐసి మరియు సెర్ప్ మధ్య ఎంఓయు ముగింపుపై ఒక పరస్పర ఒప్పందం కొరకు ఇంతకు ముందు పింఛను నిధి మేనేజరుగా నియమించబడిన భారత ఎల్ఐసిని సెర్ప్ కోరినందున, అట్లు సూచించిన విధముగా సదరు ప్రతిపాదనకు భారత ఎల్ఐసి సూత్రప్రాయంగా అంగీకరించి సెర్ప్ మరియు ఎల్ఐసి మధ్య ఎంఓయు ముగింపును ముందుకు తీసుకువెళ్ళడానికి సవరణల అధిసూచనను కోరినందున. సెర్ప్ మరియు ఎల్ఐసి మధ్య ఎంఓయు ముగిసిన మీదట పింఛను నిధి మేనేజరు వద్ద ఉన్న నిధులను ప్రభుత్వమునకు బదిలీ చేయడమవుతుంది. 2009లో 2వ చట్టమునకు సవరణలు మరియు సవరణల అధిసూచన తరువాత సెర్ప్ మరియు భారత ఎల్ఐసి మధ్య భావికాలానికి పింఛను నిధి మేనేజరు విరమణకు సంబంధించి ఒక లాంఛనప్రాయ ఒప్పందమును కుదుర్చుకోవడమవుతుంది.

అయా సమయములలో ప్రభుత్వముచే జారీ చేయబడిన మార్గదర్శకముల క్రింద నోడల్ అమలు ఏజెన్సీ సెర్ప్ ద్వారా ప్రభుత్వము అభయహస్తం పథకంను కొనసాగించుటకై ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను చట్టము, 2009ను సవరించవలెనని ప్రభుత్వము నిర్ణయించినందుననూ;

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 19 అక్టోబరు, 2021న తేదీన జారీచేసిన ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 18వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 20 అక్టోబరు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు, పైన పేర్కొనిన లక్ష్యములను సాధించుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,
గనులు మరియు భూగర్భశాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) సహ-వాటా చెల్లింపు పింఛను (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,
పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి,
గనులు మరియు భూగర్భశాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.